ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 21-8-2025 సంపుటి : 1 సంచిక :69 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 8 వెల రు : 2/-

# జాబ్స్ ఇచ్చేలా ఎదగాలి..

## కమ్యూనిజం, క్యాపిటలిజం ఉండవ్..

- భవిష్యత్ లో టూరిజమే ఉంటుంది
- రతన్ టాటా.. స్ఫూర్తి ప్రదాత
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- 5 రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ప్రారంభం



# ఢిల్లీ సీఎంపై దాడి

ఫిర్యాదుదారుడిలా వచ్చి చెంపదెబ్బ
'జన్ సున్వాయ్' కార్యక్రమంలో ఘటన
పోలీసుల అదుపులో నిందితుడు
లైన్స్ ని ముఖ్యమంత్రి కార్యాలయం వద్ద ఇవాళ ఉదయం జరిగింది





# గిన్నీస్ బుక్ లోకి ఆవిష్కరణ ఆంధ్ర

## సీఎంకు రికార్డు సర్టిఫికెట్ అందజేత

ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆవిష్క రణ 'ఆంధ్ర' కార్యక్రమం గిన్నీస్ బుక్ రికార్డు సాధించింది. ఈ మేరకు ఇవాళ సీఎం చంద్రబాబు, మంత్రులను గిన్నీస్ బుక్ ప్రతినిధులు కలిశారు. రికార్డు సరిఫికెట్ ను అందజేశారు. దీనిపై ముఖ్యమంత్రి, మంత్రులు హర్షం వ్యక్తం చేశారు. ఆన్ లైన్లో 24 గంటల్లో అత్యధికంగా పారిశ్రామిక వేత్తలు పేర్లు నమోదు కావడంతో ఈ కార్యక్రమంగిన్నీస్ రికార్డు సాధించింది. అంతేగాక 7,491 దర ఖాస్తులకు 1.67 లక్షల మంది దరఖాస్తు చేసుకుని రికార్డు సృష్టించింది. రాష్ట్రంలో ఇనోవేషన్ హబ్ల ఏర్పాటు, స్టార్టప్ కంపెనీలను నెలకొల్పడం, పెట్టుబ డులను ఆహ్వానించడం, కంపెనీలకు ప్రోత్సాహాలు ఇవ్వడం, కుటుంబానికో పారిశ్రామికవేత్త, రాష్ట్రవ్యా ప్తంగా గ్రిడ్ల ఏర్పాటు వంటి అంశాలతో ఆవిష్కరణ 'ఆంధ్ర' కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

## అమరావతిపై దుష్ప్రచారం చేస్తే

# కఠిన చర్యలు

రాజధానిపై మూకుమ్మడి దాడి చేస్తున్నారు

సొంత పేపర్లో రోజుకో తప్పుడు వార్త రాస్తున్నారు
ధైర్యం ఉంటే రాజకీయంగా పోరాడండి

హోం మంత్రి వంగలపూడి అనిత వార్నింగ్



అమరావతి మునిగిపోయిందని దుష్ప్రచారం చేస్తున్న వారిపై కేసులు హెూంమంత్రి అని హెచ్చరించారు. సచివాల ఇవాళ ఆమె విలేకరులతో మాట్లాడుతూ వర్షాకాలంలో గుంతల్లోకి నీళ్లు వస్తాయనే విషయం కూడా తెలియకుండా వైసీపీ అనుబంధ మీడియాలో అసత్య ప్రచా రాలు చేస్తున్నారని మండిపడ్డారు. అమరా వతి మహిళలు ఐదేళ్లపాటు రాజధాని కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. అవాస్తవాలను వాస్తవాలుగా నేడు కొం దరు చిత్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ సొంత మీడియాలో విష యం చిమ్ముతూ ప్రజల్లో అభద్రతా భావం నింపుతున్నారని మండిప డ్డారు. ప్రజలు గుణపాఠం. చెప్పినా వైసీపీ నేతల్లో మార్పు రాలేదని ధ్వజమె త్తారు. వైసీపీ దుష్ప్రచారం తిప్పికొట్టేందుకు కూటమి ప్రభుత్వ ఉందని తెలిపారు.

### రాజద్రోహం కేసులు పెట్టాలి

విజయవాడ మునిగిపోయిందని ఓ మీడియా వార్త రాసిందని హెూం మంత్రి ఆరోపించారు. వారు పెట్టిన పోస్టపై రాజద్రోహం కేసులు వంగలపూడి అనిత వార్నింగ్ పెట్టాలన్నారు. సొంత పేపర్లో రోజుకో తప్పుడు వార్త రాస్తున్నారని మండిపడ్డారు. ప్రకాశం బ్యారేజీలో ఒక గేటుకు చిన్న రిపేరు వస్తే రాద్ధాంతం చేస్తున్నారని ఫైరయ్యారు. అమరా వతి అభివృద్ధి చెందడాన్ని కొందరు ఓర్చుకోలేక పోతున్నారని విమర్శించారు. అసత్య పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు చేస్తామని వెల్ల డించారు.

# లోక్సభ ముందుకు

# మూడు బిలులు

- ప్రవేశ పెట్టిన కేంద్ర మంత్రులు
- అమిత్ షాపైకి పేపర్లు
- విసిరేసిన విపక్షసభ్యులు
  వరుస ఆందోళనలతో పార్లమెంట్ వాయిదా



## పిఠాపురం మహిళలకు పవన్ శ్రావణ శుక్రవారం కానుక..

### 10 వేల మందికి చీరల పంపిణీ



శావణమాసంలోని చివరి శుక్రవారం సందర్భంగా పిఠాపురం మహిళలకు ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కానుక ప్రకటించారు. 10 వేల మంది ఆడపడుచులకు పసుపు, కుంకుమ, చీరలు పంపిణీ చేయాలని ఆయన నిర్ణయించారు. పిఠాపురంలోని శ్రీ పాదగయ క్షేత్రంలోని ఉమా కుక్కుటేశ్వరస్వామి, పురుహూతిక అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు ఏర్పాట్లు చేశారు. 22వ తేదీ ఉదయం 5 గంటల నుంచి ఈ వరలక్ష్మీ వ్రతాలు ప్రారంభం కానున్నాయి. మొత్తం 5 విడతలుగా వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తారు. ఒక్కో బ్యాచ్‌కు ఒక్కో అమ్మవారి పేరున అంబిక, భ్రమరాంబ, చాముండి, దుర్గ, ఈశ్వరి అని నామకరణం చేశారు. కానుకగా అందిస్తారు.

# జాబ్స్ ఇచ్చేలా ఎదగాలి..

రతన్ టాటా.. స్ఫూర్తి ప్రదాత ముఖ్యమంత్రి ఎ చంద్రబాబునాయుడు ఎ 5 రతన్ టాటా ఇన్నోవేషన్ ఎ హబ్లు ప్రారంభం

ప్రతి ఒక్కరూ జాబ్ కోసం చూడొద్దని, పది మందికి జాబ్స్ ఇచ్చేలా ఎదగాలని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. గతంలో ప్రతి ఇంటి నుంచి ఒక ఐటీ ఉద్యోగి ఉండాలని కృషి చేశానని, ఇప్పుడు ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామిక వేత్త రావాలనేదే తన నినాదమని చెప్పారు. మంగళగిరి మయూరి టెక్ పార్క్ లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ఇవాళ ఆయన ప్రారంభించారు. మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, నాదెండ్ల మనోహర్, మాజీ ఎంపీ గల్లా జయదేవ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు రోబో స్వాగతం పలకడం ఆకట్టుకుంది. విశాఖపట్నం, రాజమహేంద్ర వరం, అనంతపురం, తిరుపతిలలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లను వర్చువల్ గా ప్రారంభించారు. స్టార్టప్ ల ప్రోత్సాహం, కొత్త పారిశ్రామిక వేత్తలు, ఇంటికో ఎంట్రప్రెన్యూర్ లక్ష్యంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ దేశానికి ఏదైనా చేయాలని రతన్ టాటా పరిత పించేవారన్నారు. హైదరాబాద్ ఐటీ అభివృద్ధికి తనతో టాటా సూచనలు పంచుకున్నారని తెలిపారు. రతన్ టాటా భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత అన్నారు. అందుకే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుచేశామని సీఎం పేర్కొన్నారు వన్ ఫ్యామిలీ.. వన్ ఎంటర్ప్రెన్యూర్ వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఐదు ఆర్టీఐహెచ్ కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. విశాఖలో జీఎంఆర్ గ్రూప్, రాజమం డ్రిలో గ్రీన్ కో, విజయవాడ గుంటూరులో మేఘ గ్రూప్, తిరుప తిలో అదానీ గ్రూప్, అనంతపురంలో జిందాల్ గ్రూప్ ట్రైనింగ్ ఇస్తాయని వెల్లడించారు. త్వరలో మూడో అతి

విజనరీ లీడర్ చంద్రబాబు : చంద్రశేఖరన్

టాటా సన్స్ సీఈఓ చంద్రశేఖరన్ మాట్లాడుతూ చంద్రబాబు విజనరీ లీడర్ అని ప్రశంసించారు. రాష్ట్రంలో 5 చోట్ల రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిం చిన సీఎంకు అభినందనలు తెలిపారు. ఐటీ రంగం అభివృద్ధిలో చంద్రబాబు కీలకంగా పనిచేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇన్నో వేషన్ కీలకంగా మారిందని, దీని ద్వారా నూతన ఆవిష్కరణలకు అవకాశం ఉందని తెలిపారు. రతన్ టాటా ఆలోచనలను సజీవంగా ఉంచాలని ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వాలు సరైన విధానాలు అవలంబిస్తే ఆదాయం, సంపద వస్తుందని అభిప్రాయపడ్డారు. పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా అవత రించబోతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో కమ్యూనిజం, క్యాపిటలిజం ఏమీ ఉండదని, కేవలం టూరిజమే ఉంటుందని చెప్పారు. ప్రతి నియోజక ర్గంలో ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయడమే లక్ష్యమని తెలిపారు. ఒక వైపు సంపద సృష్టిస్తూనే, పేదల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు.సవాళకు తగినటుగా అవకాశాలు : లోకేశ్ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం నిర్విరా మంగా పనిచేస్తున్నామని తెలిపారు.ఆలోచనలకు తగ్గ ఫలితాల సాధనే లక్ష్యంగా ఇన్నోవే షన్ హబ్ పనిచేస్తుందన్నారు. సవాళ్లకు తగ్గట్టుగానే అవకా శాలు అందిపుచ్చుకునే కార్యాచరణ రూపొందించామని తెలిపారు. ఆవిష్కరణల హబ్ గా ఏపీ అభివృద్ధి చెందాలని ఆకాం క్షించారు. వ్యాపారం అంటే లాభాలే కాదని, విలువలు అని రతన్ టాటా నిరూపించారని కొనియాడారు.

# తలుపులు విరగ్గొట్టి..బీగాలు పగలగొట్టి టీ దుకాణంలో చోరీకి యత్నం




**గాయత్రి వార్తలు,శ్రీకాళహస్తి :**
వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు శ్రీకాళహస్తి పట్టణం వన్ టౌన్ పరిధిలోని శ్రీకాళహస్తి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా ఉన్న టీ దుకాణం లో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు టీ దుకాణం తలుపు విరగ్గొట్టి, బీగాలు పగలగొట్టి చోరీకి విఫలయత్నం చేశారు. పసుపులేటి మునస్వామి కుటుంబం రిజిస్ట్రార్ ఆఫీస్ టి దుకాణం పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. ఇదే షాపులో అతని కోడలు జెరాక్స్ సెంటర్, కుమారుడు పాల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం సాయంత్రం వరకు షాపు నడుపుకుని ఇంటికి వెళ్లారు. ఉదయం 9.30గంటలకు షాపుకు వచ్చి చూడగా తలుపు విరగ్గొట్టి, బీగాలు పగలగొట్టి ఉండటాన్ని గమనించి వన్ టౌన్ పోలీబులకు ఫిర్యాదు చేశారు. బీగాలు పూర్తిగా పగిలినట్లయితే నాలుగు కంప్యూటర్ లు ,ఇతరత్రా సామగ్రి చోరీకి గురయ్యేవి. పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని మునస్వామి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# ఏఐ ద్వారా భక్తులకు 1-2 గంటల్లో శ్రీవారి దర్శనం: తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు

ఏఐ ద్వారా భక్తులకు 1-2 గంటల్లో శ్రీవారి దర్శనానికి చర్యలు తీసుకుంటున్నామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తితిదేలో పనిచేసే అన్యమత సిబ్బందిని మరో విభాగానికి బదిలీ చేసేందుకు, వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ కింద పంపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్యమత ప్రచారంలో పాల్గొంటే సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



"సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఒంటిమిట్టలో అన్నదాన కార్యక్రమం నిరంతరం కొనసాగుతోంది. తితిదే నుంచి ఒంటిమిట్టలో అన్నదానం కోసం రూ.4కోట్లు కేటాయించాం. గత పాలనలో 12 మంది వైకాపా వర్గీయులకు తిరుమలలో హోటళ్లు ఇచ్చారు. గతంలో హోటళ్ల కేటాయింపు మాఫియాలా తయారైంది. ప్రస్తుతం ఈ- టెండర్ల ద్వారా హోటళ్లు కేటాయించాం. తిరుమలలో త్వరలో కొత్త క్యాంటీన్లు ప్రారంభిస్తాం. శ్రీవాణి దర్శన సమయాల వేళలు మారుస్తాం. ఉదయం టికెట్లు తీసుకుని సాయంత్రం దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం. శ్రీవారి దర్శనాలు, ప్రసాదాల విషయంలో సైబర్ మోసాలు జరుగుతున్నాయి. వాటిని అరికట్టేందుకు సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నాం. ఏడాది కాలంలో 30వేల నకిలీ వెబ్‌సైట్లను క్రాష్ చేశాం. భద్రతా చర్యల్లో భాగంగా అలిపిరిలో స్కానర్లు అప్‌డేట్ చేస్తున్నాం. గతంలో వీఐపీ దర్శనం ఉదయం 10 గంటలకు ఉండటంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీఐపీ దర్శనాలు ఉదయం 8 నుంచి 8.30గంటలకు ముగించేలా చర్యలు తీసుకుంటున్నాం. బర్డ్ ఆసుపత్రి విస్తరణపై దృష్టి సారించాం" అని తితిదే ఛైర్మన్ తెలిపారు.

**తిరుమల వచ్చి జగన్, భారతి ప్రసాదాలు తింటారా?..**

తితిదే పరిధిలోని 90శాతం అటవీ ప్రాంతాన్ని మరింత పెంచేందుకు ప్రయత్నిస్తున్నాం. తిరుమల కల్యాణకట్టలో అత్యాధునిక పరికరాలు వాడేలా చర్యలు తీసుకుంటున్నాం. తీర ప్రాంతాల్లో మతమార్పిడులు ఎక్కువగా జరుగుతున్నాయి. మత మార్పిడులు జరగకుండా ఆలయాలు నిర్మించాలని నిర్ణయించాం. దేశ వ్యాప్తంగా ఇప్పటికే 320 ఆలయాలు నిర్మించాం. మరో 500 నుంచి వెయ్యి ఆలయాలు నిర్మించాలని, ప్రతి రాష్ట్రంలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తితిదే అనుబంధ ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తాం. ప్రస్తుతం 9 రాష్ట్రాల్లో తితిదే ఆలయాలు ఉన్నాయి. తితిదే ఆలయాల విషయమై మిగిలిన రాష్ట్రాల సీఎంలకు లేఖలు రాశాం. మిగతా రాష్ట్రాలు భూమి ఇవ్వగానే ఆలయాల నిర్మాణం చేపడతాం. తిరుమలలో రాజకీయాలు మాట్లాడకూడదని తీసుకున్న చర్యలతో సత్ఫలితాలు వస్తున్నాయి. తిరుమల వచ్చి జగన్, భారతి ప్రసాదాలు తింటారా? తిరుమలలో తప్పు చేస్తే మాట్లాడాలి.. లేని పోని విమర్శలు సరికాదు. వైకాపా నేతలు అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు. భూమన కరుణాకర్‌రెడ్డి పనిగట్టుకుని తిరుమలపై దుష్ప్రచారం చేస్తున్నారు. కరుణాకర్‌రెడ్డి అవినీతి చిట్టా అంతా నా దగ్గర ఉంది. సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి ఎవరెవరికి ఎన్ని టికెట్లు ఇచ్చారో నాకు తెలుసు. రోజా టూరిజం ముసుగులో ఒక్కో దర్శన టికెట్ రూ.5వేలకు అమ్ముకున్నారు. తిరుమలలో ఎవరేం చేశారో చర్చకు సిద్ధమా?" అని బీఆర్ నాయుడు సవాల్ విసిరారు.

# వికలాంగుల పెన్షన్లను పునరుద్ధరించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



**గాయత్రి వార్తలు, శ్రీకాళహస్తి :**
శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తొలగించిన వికలాంగుల పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల పైన కూటమి ప్రభుత్వం కన్నెర్ర చేసి వస్తున్నటువంటి పెన్షన్ తొలగించడం దుర్మార్గమ న్నారు గతంలో టిడిపి ప్రభుత్వంలో ఇస్తున్నటువంటి పెన్షన్లు కూడా తీసివేయడం దారుణం అన్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పునరాలోచించుకుని వికలాంగుల పెన్షన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో బాధితులతో ఉద్యమం చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి, పట్టణ నాయకులు మురళి జనార్ధన్, మునిరాజా, మహిళా సంఘం నాయకులు మునెమ్మ గంగమ్మ తదితరులు పాల్గొన్నారు

# లోక్‌సభ ముందుకు కీలక బిల్లులు..

## బిల్లు ప్రతులను చించి పడేసిన ప్రతిపక్ష ఎంపీలు..

నేర చరిత్రలో చిక్కుకుని అరెస్టై వరుసగా 30 రోజుల పాటు జైల్లో ఉంటే ప్రధాని మంత్రి దగ్గర్నుంచి ముఖ్యమంత్రిని, మంత్రులను తమ పదవుల నుంచి తొలగించే మూడు కీలక బిల్లులను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ రోజు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. నేరారోపణలు ఎదుర్కొంటూ అరెస్టై వరుసగా 30 రోజుల పాటు జైల్లో ఉంటే ప్రధాని మంత్రి దగ్గర్నుంచి ముఖ్యమంత్రిని, మంత్రులను తమ పదవుల నుంచి తొలగించే మూడు కీలక బిల్లులను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ రోజు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులను ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లులు రాజ్యాంగ స్ఫూర్తికి, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టే సమయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కొంత మంది ప్రతిపక్ష ఎంపీలు ఆ బిల్లు ప్రతులను చింపేసి అమిత్ షా వైపు విసిరేశారు. వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గుజరాత్ హోం మంత్రిగా ఉండగా అమిత్ షా కూడా అరెస్ట్ అయ్యారని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ విమర్శించారు. ఆ విమర్శను అమిత్ షా ఖండించారు. అరెస్ట్‌కు ముందే తాను తన పదవికి రాజీనామా చేశానని తెలిపారు. కోర్టు నిర్దోషిగా ప్రకటించిన తర్వాతే తిరిగి ప్రభుత్వంలో చేరానని స్పష్టం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందితే నేర చరిత్ర ఉన్న నేతలకు కష్టకాలం మొదలైనట్టే. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టై 30 రోజుల పాటు జైలు జీవితం గడిపితే ప్రధాన



మంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. కనీసం ఐదేళ్లు శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టై 30 రోజులు జైలు జీవితం గడిపిన వ్యక్తి 31వ రోజు వారి పదవిని కోల్పోతారు.

# వరద ప్రాంతాల్లో పర్యటించిన ఏలూరు జిల్లా ఎస్పీ...

**గోదావరి వరదలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. సురక్షిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లాలని కోరారు.**

వేలేరుపాడు మండలంలో ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ గోదావరి వరద ప్రభావిత ప్రాంతాలు అయిన రేపకగొమ్ము గ్రామంలో పర్యటించారు.గ్రామస్థుల తో మాట్లాడుతూ భద్రాచలం



వద్ద గోదావరి 43 అడుగులు దాటి ప్రవహిస్తున్నది.ఇప్పటికే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.కావున గ్రామస్తులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ప్రజలను కోరారు.అదేవిధంగా పశువులను కూడా ముందస్తుగా గ్రామం నుండి తరలించుకోవాలని తెలిపారు.అనంతరం వేలేరుపాడు రుద్రంకోట గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి వద్ద గోదావరి అధికారులతో స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రజలు ఎవ్వరిని గోదావరి వద్దకు వెళ్లకుండా బారి కేడ్లు ఏర్పాటు చేశారు.అత్యవసర పరిస్థితుల కోసం బ్రిడ్జి వద్ద అధికారులు లాంచీని ఏర్పాటు చేశారు.ఆయన పర్యటనలో కుక్కునూరు రమేష్ బాబు, వేలేరుపాడు నవీన్ కుమార్ జిలుగుమిల్లీ ,మరియు పోలీసు సిబ్బంది, వేలేరుపాడు జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ, దేవిరెడ్డి సుధాకర్ మంచర్ల సమ్మయ్య బర్ల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# ఉగ్రరూపం దాల్చిన కృష్ణా, గోదావరి నదులు.. హెచ్చరికలు జారీ..

ఏపీలో ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షాలకు రాష్ట్రమంతా జలమయం అయింది. జన జీవనం స్తంభించిపోయింది. రహదారులన్ని జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలు అన్ని చెరువులను తలిపిస్తున్నాయి. పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయి. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మేరకు అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. లోతట్టు, వరద ముప్పు ఉన్న ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతేనే బయటకు రావాలని అధికారులు సూచిస్తున్నారు.భారీ వర్షాల నేపథ్యంలో నదులకు వరద ఉధ్ధృతి తీవ్రంగా కొనసాగుతుంది. కృష్ణా, గోదావరి నదులు ఉగ్రరూపం దాల్చాయి. నదులకు వరద ప్రవాహం పేరుగుతున్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రకాశం బ్యారేజి వద్ద భారీగా వరద ప్రవాహం కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 4.92 లక్షల క్యూసెక్కులుగా గోదావరి ప్రవహిస్తుందని చెప్పుకొచ్చారు. భద్రాచలం వద్ద నీటిమట్టం 42.2అడుగులగా ఉందన్నారు. ధవళేశ్వరంలో కాటన్ బ్యారేజి వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 7.38లక్షల క్యూసెక్కులుగా కొనసాగుతున్నట్లు వివరించారు. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం అయినట్లు తెలియజేశారు. సహాయక చర్యల కోసం ప్రభుత్వం రూ.16 కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. %ాణ=ఖీ% బృందాలు రక్షణ చర్యలు చేపడుతున్నాయని పేర్కొన్నారు. వరద ఉధ్ధృతి మేరకు




లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని ఎండీ ప్రఖర్ జైన్ సూచిస్తున్నారు.

# రెక్కీ నిర్వహించింది ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డిని అంతమొందించడానికే

- అనుమతి లేకుండా ప్రైవేట్ స్థలాల్లో డ్రోన్ ల వినియోగం తప్పు కాదా?
- అభివృద్ధిని జీర్ణించుకోలేకనే ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పై హత్యాయత్నం
- దళితులను పావుగా వాడుకుంటున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి
- హత్యాయత్నానికి పూనుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిని అరెస్ట్ చేయాలి
- విలేఖరుల సమావేశంలో కూటమి నేతలు డిమాండ్





**గాయత్రి వార్తలు, కావలి**

అన్నవరం క్వారీ వద్ద మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అనుచరులు రెక్కీ నిర్వహించింది కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ని అంతమొందించడానికేనని తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు తెలిపారు. బుధవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి, బిజెపి, జనసేన నేతలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నవరంలోని క్వారీ వద్దకు ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి వస్తున్నారన్న సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి వారి అనుచరులను, ఇంటి మనుషులను, రౌడీ షీటర్ లను పురమాయించి డ్రోన్ల సాయంతో వెతకడం ప్రారంభించారని అన్నారు. ఎమ్మెల్యే ఎక్కడున్నాడో తెలిస్తే దాడి చేయడానికి సులభం అవుతుందని డ్రోన్లను వాడటం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే సిబ్బంది డ్రోన్లను కనిపెట్టి వారిని అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. వారిని అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించడం జరిగిందని, పోలీసులకు కొందరు దొరకగా, మరికొందరు పారిపోవడం జరిగిందన్నారు. మైనింగ్ తవ్వకాలను తెలుసుకోవడానికి డ్రోన్ వినియోగించామని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి చెప్పటం హాస్యాస్పదమన్నారు. అనుమతి లేకుండా ప్రైవేట్ స్థలాల్లో డ్రోన్ల వినియోగం తప్పు కాదా? అని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వంలో దాడులు, దోపిడీ తప్ప మరేమి లేదన్నారు. ఎన్టిఆర్ విగ్రహం కూల్చి వేత నుండి అమృత్ పైలాన్ విధ్వంసం వరకు అన్నీ కూల్చివేతలేనన్నారు. గ్రావెల్, ఇసుక దోపిడీ తప్ప గతంలో అభివృద్ధి లేదన్నారు. గంజాయి వనంగా కావలి ని మార్చేశారని అన్నారు. ప్రస్తుతం ఏడాది లోనే ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక ఆయనపై హత్యాయత్నానికి ఒడిగట్టారని అన్నారు. దళితులను మాజీ ఎమ్మెల్యే పావుగా వాడుకుంటున్నారని, దళితులను కేసుల్లో ఇరికిస్తూ ఆయన మాత్రం హాయిగా నిద్రిస్తున్నారని తెలిపారు. హత్యాయత్నానికి పూనుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని కావలిలో ప్రశాంత వాతావరణ నెలకొనేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తట్టపర్తి వాసు, తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, కండ్లగుంట మధుబాబు నాయుడు, తిరివీధి ప్రసాద్ దావులూరు దేవకుమార్, ఎల్లంటి వెంకటేశ్వర్లు, జనిగర్ల మహేంద్ర యాదవ్, జనసేన కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విటల్, బీజేపీ జిల్లా నాయకులు బెల్లంకొండ మాల్యాద్రి, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు



**శ్రీకాళహస్తి,ఆగస్టు 20, గాయత్రి వార్తలు:**

భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు, రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించి పుష్పాంజలి ఘటించారు, భారతదేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన కుటుంబం వారిదని,భారత దేశ సాంకేతిక విప్లవానికి ఆధ్యుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని అతి చిన్న వయసులో ప్రధాని పదవి చేపట్టి పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి, విద్యావ్యవస్థలో సమూలమైనటువంటి మార్పులకు కారకుడైన మహనీయుడని శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి కొనియాడారు. దేశ ప్రధానిగా ఐటి, విద్య, టెలికాం, రక్షణ,వాణిజ్య,సంస్కరణలు ప్రవేశ పెట్టారు అని ఆయన పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాం, నాగరాజు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు

# అన్నవరం క్వారీ ఘటనను ఖండించిన వైఎస్ఆర్సిపి నియోజకవర్గ నాయకులు.


**కావలి గాయత్రి వార్తలు:**

మంగళవారం నెల్లూరు జిల్లా జలదంకి మండలం అన్నవరం క్వారీ దగ్గర వైయస్సార్సీపి సోషల్ మీడియా వారు రెక్కీ నిర్వహిస్తూ ప్రస్తుత కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని హత్య చేసేందుకు వచ్చిన అభియోగంపై ఎమ్మెల్యే కావ్య ఫిర్యాదు మేరకు అరెస్టు చేయడం జరిగింది. అనంతరం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నాపై మాజీ శాసనసభ్యులు హత్యా ప్రయత్నం చేసేందుకు వీరిని పంపించినట్లు అభియోగం చేశారు. ఈ ఘటనపై బుధవారం కావలి నియోజకవర్గం వైసీపీ నాయకులు అధికార ప్రతినిధులు పత్రికల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ, డ్రోన్ కెమెరాతో క్వారీ యొక్క హద్దులు వాటి ఎంతవరకు ఈ క్వారీని వాడుతున్నారు. విస్తీర్ణం ఎంతవరకు వీటి త్రవ్వకాలు జరిగిన విజువల్స్ తీసుకొని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చెప్పడం నిజమేనని కానీ దీన్ని ఆసరా చేసుకొని అక్కడ క్వారీ లో పనిచేస్తున్న వర్కర్స్ మోటార్ బైక్ వేసుకుని తిరిగి వెళుతున్న సమయంలో కారుతో మోటర్ బైక్ను గుర్తించి వారిని కారులో కిడ్నాప్ చేయడం జరిగిందని అనంతరం విషయం తెలుసుకున్న అక్కడ ప్రజలు మాజీ ఎమ్మెల్యే కే ఫోన్ చేయడం మాజీ ఎమ్మెల్యే జిల్లా సూపర్నెంట్ ఆఫ్ పోలీస్ వారికీ చరవాణిలో మాట్లాడగా, నేను వేరే పని మీద బిజీగా ఉన్నాను మీతో ఏఎస్పీ మాట్లాడుతారు అని చెప్పడం జరిగిందని, ఆ తర్వాత జరిగిన దృశ్యం సినిమా కావలి పట్టణాలు ప్రజలకు తెలిసిందని వారు తెలిపారు. అంతేకాకుండా కావలి పట్టణంలో విలువలతో కూడిన రాజకీయాలు చేయగల చేయాలే గాని ఇటువంటి కుట్రపూరితమైన రాజకీయాలు చేస్తే ప్రజలు, దేవుడు కూడా క్షమించరని, ప్రతి ఒక్కరికి అవకాశం వస్తుందని మాకు కూడా రాబోయే రోజుల్లో వైసిపి పార్టీ అధికారంలోకి వస్తుందని వారు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పై ఎటువంటి అక్రమమైన కేసులు పెట్టడం అది రాజకీయంగా ఓడిపోయినట్టుంది. నిజాయితీగా దార్ధంగా ధైర్యంగా ఎదుర్కోవాలి కానీ ఇటువంటి చౌకబార రాజకీయాలు చేయడం బాగోలేదని తెలిపారు.రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో ఉన్నప్పుడు ఇటువంటి చౌక్ బార్ రాజకీయాలు చేయలేదని యదార్ధంగా విలువలతో కూడిన రాజకీయాలు చేశారని తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే చేస్తున్న అన్యాయాలు, అక్రమాలపై రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి రుజువులతో పాత్రికేయుల సమావేశంలో చూపించడంతో తను రాజకీయంగా ఎక్కడ మచ్చ వస్తుందోనని ఇటువంటి రాజకీయాలకు పాల్పడడం ఎంతవరకు సమంజసమని, కావలి నియోజక వర్గ ప్రజలే కాకుండా రాష్ట్రం కూడా ఈరోజు కావలి వైపు చూస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ ఉన్న వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# పురపాలక కమిషనర్‌కు సత్కారం



**గాయత్రి వార్తలు,ఆగస్టు 20 ,శ్రీకాళహస్తి:**

పురపాలకసంఘ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన భవానీ ప్రసాద్ టౌన్‌బ్యాంకు మాజీ డైరెక్టర్ 32వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి పోలూరు శ్రీనివాసులురెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి కమిషనర్ శాలువా తో సత్కరించారు. ఈసందర్భంగా పురపాలకసంఘ అభివృద్ధికి కృషి చేయాలని స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పట్టణ అభివృద్ధి కోసంఅహర్నిశలు కృషి చేస్తున్నారని మీ ద్వారా పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నాం కమిషనర్ భవాని ప్రసాద్ గారు మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో ఉన్న 35 వార్డుల లో ఉన్న సమస్యలను మా దృష్టికి వస్తే తప్పకుండా పరిష్కరిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ యువత నాయకుడు అద్దంకి కిట్టు, బూత్‌కన్వీనర్ ఎస్‌కే షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవ ఏర్పాట్లును పరిశీలించిన టీటీడీ ఈవో, ఎస్పీ,

తిరుమల, గాయత్రి వార్తలు బీ సెప్టెంబర్ 24వ తేది నుండి అక్టోబర్ 2వ తేది వరకు తిరుమలలో నిర్వహించనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో చేస్తున్న ఏర్పాట్లను టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు, అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, టీటీడీ సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణలతో కలిసి బుధవారం సాయంత్రం పరిశీలించారు.ఈ సందర్భంగా గ్యాలరీల్లో భక్తులు ఇబ్బంది పడకుండా వాహన సేవలను వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని ఈవో అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ మొదటి వారంలోపు ఇంజినీరింగ్ పనులు పూర్తి చేయాలని చెప్పారు.అనంతరం ఈవో మీడియాతో సెప్టెంబర్ 24వ తేది ధ్వజారోహణం రోజు ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో భద్రతా చర్యలపై క్షేత్రస్థాయిలో చర్చించడం జరిగిందన్నారు. మాడ వీధుల్లో అదనపు మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పారిశుధ్యం కోసం అదనపు సిబ్బంది నియమించనున్నట్లు తెలిపారు.గ్యాలరీల్లో ఉన్న ప్రతి భక్తుడికి అన్న ప్రసాదాలు అందేలా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ఏడాది గరుడవాహన సేవకు 3 లక్షలకు పైగా భక్తులు విచ్చేశారని, అందుకనుగుణంగా ఈ ఏడాది అదనపు ట్రిప్పులు తిప్పేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించామన్నారు. తిరుమలలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ముందస్తుగా పార్కింగ్ ప్రణాళికలు రూపొందించి తిరుపతిలో కూడా పార్కింగ్ లు ఏర్పాటు చేసి ఆర్టీసీ బస్సుల్లో తిరుమలకు వచ్చేలా చర్యలు చేపట్టామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ సీఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో లోకనాథం, అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# శ్రీవారి భక్తులకు

## అందుబాటులోకి స్వామి పుష్కరిణి




**తిరుమల, గాయత్రి వార్తలు**

బీశ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఒక నెల ముందుగా నిర్వహించే స్వామివారి పుష్కరిణి మరమ్మతు పనులు పూర్తయి కొత్త హంగులతో తీర్చిదిద్దబడిన స్వామి పుష్కరిణి బుధవారం నుండి భక్తులకు అందుబాటులోకి వచ్చింది.కాగా ఈ మరమ్మతు పనులు టీటీడీ జూలై 20 తేదిన ప్రారంభించిన విషయం విదితమే. ఇందులో భాగంగా స్వామి పుష్కరిణిలోని పాత నీటిని తొలగించి, నీటి అడుగ భాగంలో పేరుకున్న ఇసుకను, పాచిని తొలగించడానికి వాటర్‌వర్క్స్ విభాగంలోని దాదాపు 100మంది కార్మికులు రేయింబవళ్లు కష్టపడి స్వామి పుష్కరిణి శుద్ధి కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అంతేకాకుండా స్వామి పుష్కరిణి మెట్లకు ఆకర్షణీయమైన రంగులు (పెయింటింగ్) అద్దకంతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. దాదాపు కోటి లీటర్ల నీటితో స్వామి పుష్కరిణి నింపి మరమ్మతు పనులు పూర్తిచేశారు.అయితే స్వామి పుష్కరిణి మరమ్మతు పనుల నేపథ్యంలో ప్రతిరోజూ నిర్వహించే పష్కరిణి హారతిని టీటీడీ నిలిపివేసింది. అదే విధంగా భక్తులను కూడా ఒక నెల రోజులపాటు స్వామి పుష్కరిణిలోనికి అనుమతించలేదు. బుధవారం నుండి భక్తులను పుష్కరిణీలో అనుమతించారు.

# ఇన్స్పైర్ నామినేషన్లను వేగవంతం చేయండి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 20, గాయత్రి వార్తలు:**

పుత్తూరు డివిజన్ పరిధిలోని సైన్స్ ఉపాధ్యాయులతో ఇన్స్పైర్ అవార్డ్స్2025 నామినేషన్ల ఒక రోజు శిక్షణా తరగతులు శ్రీకాళహస్తి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు ఈ .సమావేశానికి జిల్లా సైన్స్ అధికారి భాను ప్రసాద్,ఎంఈఓలు భువనేశ్వరి,భారతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఇన్నోవేషన్ ఐడియా బాక్స్ ను ఏర్పాటు చేయాలని కోరారు.ప్రతి పాఠశాల నుండి విద్యార్థుల వినూత్న ఆలోచనలతో కూడిన ఎగ్జిబిట్లతో 5 నామినేషన్లు చేయించాలని కోరారు.శిక్షణా కార్యక్రమంతో పాటు అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కోఆర్డినేటర్లు వీరేశ్, ప్రేమ కుమార్ లు అగస్త్య వర్చువల్ స్కూల్ పై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ కామాక్షయ్య, డాక్టర్ .సుబ్రమణ్య శర్మ, లింకన్,రుద్రయ్య,మూర్తి, స్టాలిన్ పాల్గొన్నారు.



## మంచి లవ్ స్టోరీ కోసం మోక్షజ్ఞ చూపు

# బాలయ్య వారసుడి ఎంట్రీపై నారా రోహిత్





నందమూరి అభిమానులతో పాటు- సినీ ప్రియులంతా బాల్య నటవారసుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా మోక్షజ్ఞ లుక్ కూడా ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నటుడు నారా రోహిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇండస్ట్రీకి వచ్చేందుకు ఈ నందమూరి వారసుడు చాలా ఆసక్తిగా ఉన్నాడని తెలిపారు. ఇటీవల మోక్షజ్ఞతో మాట్లాడినప్పుడు కూడా స్క్రిప్ట్ కోసం చూస్తున్నట్లు- చెప్పాడు. ఈ ఏడాది చివర్లో, లేదంటే వచ్చే సంవత్సరం ప్రారంభంలో అతని ఎంట్రీ ఉండే అవకాశం ఉంది. ఇండస్ట్రీకి రావడం కోసం అతడు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. సినిమాల కోసమే లుక్ మార్చుకున్నాడు. గతంలో లుక్ కంటే ఇప్పుడు చాలా మార్పు వచ్చింది. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ కోసం వెతుకుతున్నట్లు- ఈ మధ్య కలిసినప్పుడు చెప్పాడు. అలాంటి కథ ఉంటే ఈ ఏడాదిలోనే ఎంట్రీ- ఉండే అవకాశం ఉందని నారా రోహిత్ తెలిపారు. బాలకృష్ణతో తన మల్టీ స్టారర్‌పై నారా రోహిత్ స్పందించారు. గతంలో స్క్రిప్ట్ రెడీ చేసినట్లు- చెప్పారు. కథ రెడీ చేశారు. మా ఇద్దరికీ లుక్ టెస్ట్ కూడా చేశారు. కథ నచ్చింది. కానీ, ఆ సమయంలో ఆయనకు వరుస సినిమాలు, ఎలక్షన్స్ ఉండడంతో అది పట్టాలెక్కలేదు. బాలయ్య నటించిన మరో సినిమాలోనూ నేను అతిథి పాత్రలో చేయాల్సిఉంది. కానీ, అది కూడా కొన్ని కారణాల వల్ల కుదర్లేదు. ఆ సినిమా స్థానంలోనే ఆయన 'లెజెండ్' చేశారు. భవిష్యత్తులో బాలయ్యతో కలిసి నటించే అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆ రోజు కోసమే ఎదురుచూస్తున్నా అని నారా రోహిత్ చెప్పారు. ప్రస్తుతం నారా రోహిత్ నటించిన 'సుందరకాండ' విడుదలకు సిద్ధంగా ఉంది. ఆయన కథానాయకుడిగా కొత్త దర్శకుడు వెంకటేశ్ నిమ్మలపూడి తెరకెక్కించిన చిత్రమిది. శ్రీదేవి విజయ్‌కుమార్, వృతి వాఘని కథానాయికలు. ఈనెల 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.


# నేహాశర్మ దర్శకత్వంలో.. అజయ్ నిర్మాతగా!


'సన్ ఆఫ్ సర్దార్ 2' సినిమాతో ఇటీవలే ప్రేక్షకుల్ని అలరించారు బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్. ఇప్పుడు ఆయన తన సొంత నిర్మాణ సంస్థలో ఒక భారీ యాక్షన్ డ్రామాను నిర్మించడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ చిత్రంతో నటి నేహా శర్మ తొలిసారి దర్శకురాలిగా మారింది. ఇంకా పేరు ఖరారు కాని ఈ ప్రాజెక్ట్‌లో సిద్ధాంత్ చతుర్వేది, మోహిత్ కీలక పాత్రల్లో నటించనున్నట్లు తెలుస్తోంది. ఇది 1945 నేపథ్యంలో పీరియాడికల్ డ్రామాగా సాగే కథని సమాచారం.




## సోషల్ మీడియా కామెంట్స్ పట్టించుకోను

# పరదా విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది






సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోవడం మానేసినట్లు నటి అనుపమ పరమేశ్వరన్ కుండబద్దలు కొట్టారు. సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోను. నేను పరదా పోస్టర్స్ షేర్ చేసినప్పుడు కూడా కొందరు దీనికి నెగెటివ్ కామెంట్స్ పెట్టారు. 'అట్టర్ ఫ్లాప్ అవుతుంది' అన్నారు. ఆ వ్యాఖ్యలు మా సినిమాను నిర్ణయించలేవు. ఒకవేళ నిజంగానే ఇది ప్రేక్షకాదరణ పొందలేకపోయినా.. నేను ఒక మంచి సినిమా తీశాననే సంతృప్తి నాకు జీవితమంతా ఉంటుంది. ఆమె ప్రధాన పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన 'పరదా' ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఆమె పంచుకున్నారు.కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో ఇలాంటి కామెంట్స్ విని బాధ పడేదాన్ని. అనుభవం వచ్చే కొద్దీ ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయి. గతంలో ప్రతి పోస్ట్‌కు వచ్చిన కామెంట్స్ అన్నీ చదివేదాన్ని. ఇప్పుడు నేను చెప్పాలనుకున్న విషయం చెప్పేసి వదిలేస్తున్నా. ఎవరెన్ని మాటలన్నా మనం జీవితంలో ముందుకు వెళ్లాల్సిందే అని అర్థం చేసుకున్నప్పుడు ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయన్నారు. టిల్లు స్క్వేర్ తర్వాత నేను మాట్లాడే విధానంలోనూ మార్పు వచ్చింది. ఆ సినిమా విడుదలకు ముందు నాపై చాలా నెగెటివిటీ- వచ్చింది. రిలీజ్ అయ్యాక ప్రశంసలు వచ్చాయి. -ట్రైలర్ విడుదలయ్యాక నెగెటివిటీ- వస్తుందని తెలిసే ఆ పాత్రను ఎంపిక చేసుకున్నాను. అలాంటి రోల్స్‌ను అంగీకరించడమే ఒక సవాలు. వాటిని ఓకే చేయాలంటే ధైర్యం కావాలి. ఆ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ఎన్నో ఇబ్బందికర మైన ప్రశ్నలు అడిగారు. అలాంటి ప్రశ్నలు కేవలం మహిళలనే అడుగుతారు. హీరోలను ఎందుకు అడగరు?. వాళ్లకు వ్యూస్ రావడం కోసమే అలా ఇబ్బందికరమైన ప్రశ్నలు అడుగుతారు. వాటికి సమాధానాలు చెప్పలేకపోయానని తెలిపారు.

# బాహుబలి రీరిలీజ్ కోసం ఎదురుచూపు




భారతీయ సినీ చరిత్రలో సెన్సేషన్ సృష్టించిన సినిమా 'బాహుబలి'. ఇప్పటికీ ఆ మ్యాజిక్, ఆ ఎమోషన్ ఎక్కడ తగ్గలేదు. ఇప్పుడు అదే బాహుబలి సరికొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రెండు భాగాలను కలిపి, కొత్త సన్నివేశాలు జోడించి రూపొందించిన ఈ స్పెషల్ వెర్షన్‌కు పేరు – 'బాహుబలి ది ఎపిక్'. అక్టోబర్ 31న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమాపై, అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రభాస్, రానాలతో ఇప్పటికే ఒక స్పెషల్ ఇంటర్వ్యూ కూడా షూట్ చేసినట్లు- టాక్ ఉంది. అనుష్క కూడా పాల్గొనబోతుందన్న వార్తలు వినిపిస్తున్న, ఆ విషయాన్ని టీమ్ కన్ఫర్మ్ చేయలేదు. కానీ ప్రస్తుతం అనుష్క హైదరాబాద్‌లో ఉన్నందున సెప్టెంబర్‌లో జరిగే ఈవెంట్స్‌లో ఆమె పాల్గొనడం ఖాయమనే అంచనాలు ఉన్నాయి. వీరితో పాటుగా రమ్యకృష్ణ, తమన్నా, సత్యరాజ్, సుదీప్, నాజర్ తదితర తారలతో కూడా వరుస స్పెషల్ ఈవెంట్లు-, ఇంటర్వ్యూలు ఎలాన్ చేస్తున్నట్లు- సమాచారం. ఈ మొత్తం షెడ్యూల్‌ను కార్తికేయ పర్యవేక్షణలో సిద్ధం చేసారని తెలుస్తోంది.ఇక ఈ బాహుబలి ఎపిక్ రిలీజ్ కోసం అభిమానుల్లో క్రేజ్ రోజురోజుకీ పెరుగుతోంది. సహజంగానే దీనికి భారీ ఓపెనింగ్స్ ఖాయమని టాక్ వినిపిస్తోంది. జక్కన్న రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబు సినిమా షూట్‌తో బిజీగా ఉన్నప్పటికీ, అక్టోబర్ రెండో వారం నుంచి పూర్తిగా బాహుబలి ప్రమోషన్లపై దృష్టి సారించనున్నాడు. ఇక నిర్మాత శోభు యార్లగడ్డ వరల్డ్ వైడ్ రిలీజ్ కోసం గ్రాండ్‌గా ఎ÷-లాన్స్ చేస్తున్నారట. ప్రీమియర్లతో మొదలయ్యే ఈ వేడుకలు అంతర్జాతీయ స్థాయిలో జరుగనున్నాయి. ఒకవేళ ఈ 'సింగిల్ పార్ట్ ఎపిక్ ఫార్ములా' సక్సెస్ అయితే, భవిష్యత్తులో పుష్ప, కెజిఎఫ్ వంటి బ్లాక్‌బస్టర్లు కూడా ఇదే రూట్ ఫాలో అయ్యే ఛాన్స్ ఉంది.



# ఫౌజీ నుంచి ప్రభాస్ లుక్ లీక్

అలాంటివి షేర్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక హను రాఘవపూడి, ప్రభాస్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న 'ఫౌజీ' సినిమా నుంచి ప్రభాస్ లుక్ లీకైంది. అందులో ఈ హీరో వింటేజ్ లుక్‌లో కనిపించడంతో అది క్షణాల్లో వైరలైంది. నెటిజన్లు దాన్ని తెగ షేర్ చేశారు. తాజాగా దీనిపై నిర్మాణ సంస్థ స్పందించింది. కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.ఈ సినిమా కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారని మాకు తెలుసు. చిత్రీకరణ సమయంలో సెట్స్ నుంచి ఓ ఫొటో బయటకు వచ్చిన విషయం మా దృష్టికి వచ్చింది. మీకు అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని ఇచ్చేందుకు మేం నిరంతరం కృషి చేస్తున్నాం. ఇలాంటి లీక్‌లు మా టీమ్ నైతికతను దెబ్బతీస్తాయి. అనధికారికంగా ఎవరైనా ఈ సినిమా ఫొటోలు షేర్ చేస్తే వారి ఖాతాలను తొలగించడమే కాకుండా సైబర్ నేరంగా పరిగణిస్తాం. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇక 'ఫౌజీ' విషయానికొస్తే.. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో సిద్ధమవుతోంది. ప్రభాస్‌కు జంటగా సోషల్‌మీడియా స్టార్ ఇమాన్వీ నటిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. 1940వ దశకంలో జరిగే కథగా.. మాతృభూమి ప్రజలకు న్యాయాన్ని అందించడానికి ఓ యోధుడు చేసే పోరాటంగా మూవీ రానుంది. వాస్తవ సంఘటనలకు కొంత ఫిక్షన్ జోడించి హను రాఘవపూడి ఈ కథను సిద్ధం చేశారు.

# హరిహరవీరమల్లు ఓటిటిలో క్లైమాక్స్‌లో కట్స్



పవన్ కల్యాణ్ తొలి పాన్ ఇండియా సినిమా 'హరి హర వీరమల్లు' ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ సినిమా థియేటర్ వెర్షన్‌లో కొన్ని మార్పులు చేసి ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చారు. థియేటర్‌లో ఈ సినిమా విడుదలైనప్పుడు ఇందులోని కొన్ని సన్నివేశాలపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. కొన్ని సీన్స్‌లోని వీఎఫ్ఎక్స్ విషయంలో మరింత శ్రద్ధ వహించాల్సిందని కామెంట్స్ వినిపించాయి. ఇప్పుడు ఆ సన్నివేశాలను ఓటీటీ-వెర్షన్‌లో తొలగించినట్లు- సమాచారం. ముఖ్యంగా గుర్రపు స్వారీ సన్నివేశం, పవన్ కల్యాణ్ బాణం గురిపెట్టే సీన్స్‌ను థియేటర్లో విడుదలైన తర్వాత మార్పులు చేశారు. అయితే ఓటీటీలో ఈ సన్నివేశాలను పూర్తిగా కట్ చేశారని నెటిజన్లు పేర్కొంటున్నారు. క్లైమాక్స్‌లోనూ కొన్ని మార్పులు చేసినట్లు- తెలుస్తోంది. అసుర హననం పాట తర్వాత పార్ట్2 ప్రకటనతో సినిమాను పూర్తి చేశారట. -క్లైమాక్స్‌లో వచ్చే బాబీదేవోల్ సంభాషణలు, కొన్ని యాక్షన్ సన్నివేశాలను కూడా తొలగించారట. మొత్తం మీద చిత్రబృందం దాదాపు 15 నిమిషాల ఫుటేజ్‌ను కట్ చేసి ఓటీటీలో విడుదల చేసినట్లు- తెలుస్తోంది. జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ మూవీ వన్‌మ్యాన్ షోగా పవన్ అభిమానులను ఆకట్టుకుంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీని రెండు భాగాలుగా తెరకెక్కించారు.

# జటాయువు పాత్రకు అమితాబ్ గాత్రం?

సినీప్రియుల అందరి దృష్టి ప్రస్తుతం 'రామాయణ' మీదే. నితేశ్ తివారీ రూపొందిస్తున్న ఈ సినిమాలో సీతగా సాయిపల్లవి, రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ కనిపించనున్నారు. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోన్న ఈ సినిమా గురించి ఇప్పుడో ఆసక్తికర వార్త బయటికొచ్చింది. బాలీవుడ్ సీనియర్ కథానాయకుడు అమితాబ్ బచ్చన్ ఈ చిత్రంలో జటాయువు పాత్రకు గాత్రదానం చేయనున్నట్లు సమాచారం. ఆయన స్వరంలో ఉన్నంత గంభీరతను మరెవరూ అందించలేరని చిత్రబృందం ఈ నిర్ణయం తీసుకున్నట్లు, ప్రస్తుతం ఇది ఇంకా చర్చల దశలోనే ఉందని అమితాబ్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ చిత్రంలో యశ్, సన్నీ దేవోల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

